RNI-TELTEL/2017/72695

2 అక్టోబర్ 2023

# శుభ తెలంగాణ

సోమవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్


సంపుటి : 6, సంచిక :209

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## వాళ్లు ఒక్కరోజు మందు బంజేస్తే ప్రభుత్వం పడిపోతది



హైదరాబాద్(శుభ తెలంగాణ): ముదిరాజ్ లు అధికారంలో ఉంటే ఉద్యోగాలొస్తాయన్నారు తీన్మార్ మల్లన్న (అలియాస్ చింతపండు నవీన్ కుమార్). పరకాలలో ముదిరాజ్ మహాసభకు హాజరైన తీన్మార్ మల్లన్న .. రాష్ట్రంలో 50 లక్షల మంది ముదిరాజులు ఉన్నారని.. ఒక్క రోజు మందు బంజేస్తే ప్రభుత్వం పడిపోతుందన్నారు. ప్రభుత్వం దగ్గర చేప పిల్లల లెక్క ఉంది కానీ ముదిరాజుల లెక్క లేకపోవడం సిగ్గుచేటన్నారు.

రాష్ట్రంలో 0.02 శాతం వెలమలు ఉన్నారని.. వాళ్లవి 207 ఇండ్లు కూడా లేవని చెప్పారు తీన్మార్ మల్లన్న. ముదిరాజులు ఎన్నికల్లో నిలబడితే 15 ఎమ్మెల్యే సీట్లు వస్తాయని... అడుక్కుంటే మూడు లేదా నాలుగు వస్తాయని తెలిపారు. సింహ గర్జన సభ పెట్టుకుంటే పిల్లిలా మాట్లాడకూడదన్నారు. బీఆర్ఎస్ ను గద్దె దించేందుకు పోరాడాలన్నారు. ఇంత పెద్ద ఉద్యమం జరిగితే కేసీఆర్ రక్తం బొట్టు కూడా రాలలేదన్నారు తీన్మార్ మల్లన్న.

### పండగల ముంగిట వంట గ్యాస్ పోటు..

## వాణిజ్య సిలిండర్‌పై రూ. 209 పెంపు

- 19కిలోల వాణిజ్య సిలిండర్ ధరలు పెంచిన ఆయిల్ కంపెనీలు
- తక్షణమే అమల్లోకి కొత్త రేట్లు
- డొమెస్టిక్ సిలిండర్ల ధరల్లో మార్పు చేయని కంపెనీలు




హైదరాబాద్(శుభ తెలంగాణ): నెల ఒకటో తేదీనే వాణిజ్య వంట గ్యాస్ వినియోగదారులకు షాక్ తగిలింది. 19 కిలోల వాణిజ్య ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ రేటు భారీగా పెరిగింది. ఈ సిలిండర్ ధర ఏకంగా రూ. 209 మేర పెంచుతూ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. ఈ పెంపు తక్షణమే అమల్లోకి వచ్చింది. అయితే గృహోపయోగాలకు వినియోగించే

వివరాలు 2లో..

# సాగునీటి ప్రాజెక్టుల్లో భారీ దోపిడి

## రైతు పథకాల పేరుతో అక్రమ సంపాదన: మోదీ





హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో దోపిడి జరుగుతోందన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. ఎన్నికల కోసం ఆర్భాటంగా ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నారని విమర్శించారు. వేల కోట్లతో ప్రాజెక్టులు, సాగునీటి కాల్వలు నిర్మించామని చెప్పుకుంటున్నారని..కానీ ఏ ఒక్క కాల్వల్లో చుక్క నీరు కూడా పారడం లేదన్నారు.


కేసీఆర్ సర్కారు రైతు పథకాల పేరుతో అక్రమంగా సంపాదిస్తోందన్నారు ప్రధాని మోదీ. రైతుల రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్..ఆ తర్వాత హామీని నెరవేర్చలేదన్నారు. ఓట్లు దండుకుని రాజకీయంగా లబ్దిపొందారని విమర్శించారు. ఎన్నికల కోసం ఇప్పుడు రుణమాఫీ చేస్తున్నారని మండిపడ్డారు. కానీ కేంద్ర ప్రభుత్వం అన్నదాతలను గౌరవిస్తోందని చెప్పారు. వారి కష్టానికి తగిన ప్రతిఫలం అందిస్తున్నామని చెప్పారు. తెలంగాణ రైతులకు

వివరాలు 2లో..

- రూ.13,545 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం
- గిరిజన వర్సిటీ జాప్యానికి కారణం తెలంగాణ ప్రభుత్వమే: ప్రధాని మోదీ
- తెలంగాణ ప్రభుత్వానికి గిరిజనులపై ప్రేమ లేదని విమర్శలు
- మహబూబ్ నగర్ జిల్లాకు విచ్చేసిన ప్రధాని మోదీ
- పాలమూరు గర్జన సభకు హాజరు
- తెలంగాణకు గిరిజన విశ్వవిద్యాలయం కేటాయిస్తున్నట్టు ప్రకటన
- దేశంలోని ఐదు టెక్స్ టైల్ పార్కుల్లో ఒకటి తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడి
- వర్సిటీకి భూమి ఇవ్వడానికి ఐదేళ్లు జాప్యం చేశారన్న మోదీ

### భారీగా ట్రాఫిక్ జామ్..

## 2కిలో మీటర్ల మేర నిలిచిన వాహనాలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): హైదరాబాద్ మియాపూర్– చందానగర్ మార్గంలోని జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. మదీనాగుడ దీప్తిశ్రీ నగర్ నుంచి గంగారం వరకు దాదాపు 2 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. చందానగర్ జాతీయ రహదారిపై జ్యువెలరీ షాప్ ప్రారంభం కారణంగా ప్రధాన రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి. జాతీయ రహదారిపై యుటర్న్ దగ్గర వాహనదారులు ఇష్టానుసారం గా రాంగ్ రూట్ లో

వివరాలు 2లో..

## 'నమో' అంటే ఏంటో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసు



- మహబూబ్ నగర్ సభలో బీఆర్ఎస్ సర్కారుపై మోదీ విమర్శలు
- తెలంగాణ ప్రాజెక్టుల్లో చుక్క నీరు రాదని వ్యాఖ్యలు
- ప్రాజెక్టులపై మోదీ చెప్పినవన్నీ అబద్ధాలేనన్న కేటీఆర్
- ఓట్ల కోసం చెప్పే మాటలు తెలంగాణ ప్రజలు నమ్మరని స్పష్టీకరణ

వివరాలు 2లో..

హైదరాబాద్(శుభ తెలంగాణ): ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ మహబూబ్ నగర్ సభలో చేసిన వ్యాఖ్యల పట్ల తెలంగాణ మంత్రి కేటీఆర్ ఘాటుగా స్పందించారు. తెలంగాణలో కారు స్టీరింగ్ ఎవరి చేతిలో ఉందో అందరికీ తెలుసని మోదీ వ్యాఖ్యానించగా, బీజేపీ స్టీరింగ్ అదానీ చేతుల్లోకి వెళ్లిపోయిందా? అని కేటీఆర్

## నన్నేం చేయగలవ్ జగన్?

### పిల్లవేషాలు వేయొద్దంటూ జగన్ కు వార్నింగ్



- కురుక్షేత్రం ప్రారంభమైందని సీఎం అంటున్నాడు... ఓడిపోయేది వాళ్లే
- ఉమ్మడి కృష్ణా జిల్లాలో వారాహి విజయయాత్ర
- అవనిగడ్డలో భారీ బహిరంగ సభకు హాజరైన పవన్ కల్యాణ్
- 100 మందికి పైగా ఉన్న వైసీపీ వాళ్లే కౌరవులని విమర్శలు
- ఈసారి జనసేన–టీడీపీ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని వెల్లడి
- నేను వెళ్లి ఆ మాట అడిగితే జగన్ కు ఆనందంగా ఉంటుంది: పవన్ కల్యాణ్
- జగన్ తనను కాపులతో తిట్టిస్తున్నాడన్న పవన్

హైదరాబాద్(శుభ తెలంగాణ): జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ వారాహి విజయయాత్రలో భాగంగా నేడు ఉమ్మడి కృష్ణా జిల్లా అవనిగడ్డలో భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. ఈ సభలో ఆయన ప్రసంగిస్తూ, నిన్న ఈ ముఖ్యమంత్రి కురుక్షేత్రం ప్రారంభమైందని అన్నాడని, కానీ కౌరవులు వాళ్లేనని, ఓడిపోయేది కూడా వాళ్లేనని పవన్ పేర్కొన్నారు. 100 మంది పైగా ఉన్న వైసీపీ వాళ్లే కౌరవులని, కాబట్టి వాళ్లు ఓడిపోవడం, తాము అధికారంలోకి రావడం ఖాయం డబుల్ ఖాయం

వివరాలు 2లో..

## టీఎస్ పీఎస్సీ బోర్డు మెంబర్లంతా అనర్హులే



హైదరాబాద్(శుభ తెలంగాణ): రాజకీయ నిరుద్యోగులకు అవకాశం కల్పించేందుకే అనర్హులను టీఎస్ పీఎస్సీ బోర్డు మెంబర్లుగా నియమించారని టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి విమర్శించారు. గుమస్తా స్థాయి కూడా అర్హత లేని వారు గ్రూప్ 1 పరీక్షలను ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు రేవంత్ రెడ్డి. బోర్డు నియమకాల్లో అనర్హులను నియమిస్తే అల్లకల్లోలం జరుగుతుందని ముందే చెప్పామన్నారు రేవంత్ రెడ్డి. సరైన సూచనలను ప్రభుత్వం పెడ చెవిన పెట్టిందని.. ఇప్పుడు లక్షల మంది

వివరాలు 2లో..

# సాగునీటి ప్రాజెక్టుల్లో భారీ దోపిడి

- మొదటి పేజి తరువాయి
ఎంఎస్పీ ధరల ద్వారా ఏటా రూ. 27000 కోట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. గతంతో పోలిస్తే ఇది 8 రెట్లు ఎక్కువ అని వెల్లడించారు. అంతేకాకుండా ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద ఏటా తెలంగాణ రైతులకు రూ. 10 వేల కోట్లు వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని చెప్పారు. ప్రపంచంలో అతిపెద్ద పసుపు ఉత్పత్తి దారుగా భారతదేశం ఉందన్నారు. పసుపు ఎగుమతి రెట్టింపు అయ్యిందని...అందుకే పసుపు రైతులకు తగిన ప్రతిఫలం అందివ్వబోతున్నామని చెప్పారు. త్వరలో పసుపు బోర్డు ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడించారు. పసుపు బోర్డు ఏర్పాటుతో తెలంగాణ రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు. తెలంగాణలో ప్రజల బతుకులు బాగుపడేందుకు బీజేపీ కృషి చేస్తోందన్నారు ప్రధాని మోదీ. 2014కు పూర్వం రాష్ట్రంలో 2500 కిలో మీటర్ల జాతీయ రహదారులు నిర్మిస్తే..ఆ తర్వాత బీజేపీ ప్రభుత్వం కేవలం 9 ఏండ్లలో 2500 కిలో మీటర్లకు పైగా జాతీయ రహదారులను నిర్మించామన్నారు. తెలంగాణలో ప్రతీ పల్లె నుంచి పట్నానికి వచ్చే వరకు రోడ్లు వేశామని చెప్పారు.

తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. తెలంగాణలో అవినీతి రహిత ప్రభుత్వం రావాలి. తప్పుడు వాగ్దానాలతో..మభ్యపెట్టే మాటలు చెప్పే ప్రభుత్వం కాకుండా తెలంగాణ అభివృద్ధి చేసే ప్రభుత్వం రావాలని ప్రజలు అనుకుంటున్నారని చెప్పారు. అదే బీజేపీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.

తెలంగాణలో రూ. 13500 కోట్లతో పలు అభివృద్ధికి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దీని వల్ల తెలంగాణలో ఎంతో మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని చెప్పారు. రాణి రుద్రమ దేవి వంటి ధీర వనితలు పుట్టిన గడ్డ తెలంగాణ అని కొనియాడారు. కొద్ది రోజుల క్రితమే..పార్లమెంట్ లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును ఆమోదించుకున్నామని చెప్పారు. చట్టసభల్లో రాబోయే రోజుల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా మహిళల ఆత్మగౌరవంతో ముడిపడి ఉన్న సౌచాలయాల నిర్మాణం, ముద్ర లోన్లు, ఆవాస్ యోజన కింద రుణాలు మంజూరు చేశామని గుర్తు చేశారు.

**బీఆర్ఎస్ , కాంగ్రెస్‌లకు ఈ రాత్రి నిద్ర పట్టదు: మోడీ**

బీఆర్ఎస్ , కాంగ్రెస్ లకు ఈ రాత్రి నిద్ర పట్టదని సెటైర్లు వేశారు ప్రధాని మోడీ. పాలమూరు ప్రజాగర్జనలో మాట్లాడిన మోడీ..తెలంగాణ అభివృద్ధిని రెండు కుటుంబ పార్టీలు అడ్డుకుంటున్నాయని ధ్వజమెత్తారు. కరప్షన్, కమీషన్ ఆ రెండు పార్టీల సిద్ధాంతమన్నారు. రాజకీయ పార్టీలను ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చారని ధ్వజమెత్తారు మోడీ. పార్టీ అధ్యక్ష పదవుల నుంచి అన్ని పదవుల్లో కుటుంబ సభ్యులే ఉంటారని మండిపడ్డారు. కీలక పోస్టుల్లో వారి కుటుంబ సభ్యులను నియమించి.. మిగతా పోస్టుల్లో తమ అవసరాల కోసం ఇతర సభ్యులను నియమిస్తారని విమర్శించారు.

బీఆర్ఎస్ కారు స్టీరింగ్ మరో పార్టీ చేతిలో ఉందని.. ప్రభుత్వాన్ని ఎవరు నడుపుతున్నారో అందరికీ తెలుసన్నారు మోడీ. తెలంగాణలో మోడీ ఇచ్చే గ్యారంటీలకు తెలంగాణ ప్రజలకు నమ్మకం ఉందన్నారు. మోడీ హామీ ఇస్తే నెరవేరుతుందన్న నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. తెలంగాణలో రోజురోజుకు బీజేపీ ఆధరణ పెరుగుతోందన్నారు మోడీ. తెలంగాణ హస్తకళలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు మోడీ. తెలంగాణ హస్తకళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడికి బిద్రి కళాకండాన్ని బహుమతిగా ఇచ్చానన్నారు మోడీ. అప్పటి నుంచి తెలంగాణకు హస్తకళలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందన్నారు.

సాగునీటి ప్రాజెక్టుల్లో భారీ దోపిడి

తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో దోపిడి జరుగుతోందన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. ఎన్నికల కోసం ఆర్భాటంగా ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నారని విమర్శించారు. వేల కోట్లతో ప్రాజెక్టులు, సాగునీటి కాల్వలు నిర్మించామని చెప్పుకుంటున్నారని..కానీ ఏ ఒక్క కాల్వల్లో చుక్క నీరు కూడా పారడం లేదన్నారు. కేసీఆర్ సర్కారు రైతు పథకాల పేరుతో అక్రమంగా సంపాదిస్తోందన్నారు ప్రధాని మోదీ. రైతుల రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్..ఆ తర్వాత హామీని నెరవేర్చలేదన్నారు. ఓట్లు దండుకుని రాజకీయంగా లబ్దిపొందారని విమర్శించారు. ఎన్నికల కోసం ఇప్పుడు రుణమాఫీ చేస్తున్నారని మండిపడ్డారు. కానీ కేంద్ర ప్రభుత్వం అన్నదాతలను గౌరవిస్తోందని చెప్పారు. వారి కష్టానికి తగిన ప్రతిఫలం అందిస్తున్నామని చెప్పారు.

తెలంగాణ రైతులకు ఎంఎస్పీ ధరల ద్వారా ఏటా రూ. 27000 కోట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. గతంతో పోలిస్తే ఇది 8 రెట్లు ఎక్కువ అని వెల్లడించారు. అంతేకాకుండా ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద ఏటా తెలంగాణ రైతులకు రూ. 10 వేల కోట్లు వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని చెప్పారు. ప్రపంచంలో అతిపెద్ద పసుపు ఉత్పత్తి దారుగా భారతదేశం ఉందన్నారు. పసుపు ఎగుమతి రెట్టింపు అయ్యిందని...అందుకే పసుపు రైతులకు తగిన ప్రతిఫలం అందివ్వబోతున్నామని చెప్పారు. త్వరలో పసుపు బోర్డు ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడించారు. పసుపు బోర్డు ఏర్పాటుతో తెలంగాణ రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు.

## పండగల ముంగిట వంట గ్యాస్ పోటు..
# వాణిజ్య సిలిండర్‌పై రూ. 209 పెంపు

- మొదటి పేజి తరువాయి
డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలో మాత్రం ఎలాంటి మార్పు చేయకుండా సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలిగించాయి. కానీ, పండుగ సీజన్ ముంగిట వాణిజ్య సిలిండర్ ధరలు పెరగడం అందరిపై ప్రభావం పడనుంది. తాజా పెంపు తర్వాత ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర రూ. 1731.50కి చేరింది. కోల్‌కతాలో రూ. 1839కి చేరగా.. హైదరాబాద్‌లో ఏకంగా రూ. 1956.50కు చేరుకుంది. విజయవాడలో 19 కేజీల వాణిజ్య సిలిండర్ ధర రూ.1888.50గా ఉంది.

# భారీగా ట్రాఫిక్ జామ్.. 2కిలో మీటర్ల మేర నిలిచిన వాహనాలు

- మొదటి పేజి తరువాయి
రావడంతో ట్రాఫిక్ ఏర్పడింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ పోలీసులు లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని వాహనదారులు తెలిపారు.

# నన్నేం చేయగలవ్ జగన్?

- మొదటి పేజి తరువాయి
అని వ్యాఖ్యానించారు. అవనిగడ్డ అంటే డీఎస్సీ శిక్షణకు ఆయువుపట్టు వంటిదని, ఏపీలో 30 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అభ్యర్థులు వేలకు వేలు ఖర్చుపెట్టి సన్నద్ధమైనా, ఇంతవరకు డీఎస్సీ జాడేలేదని మండిపడ్డారు. పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను జగన్ నిలబెట్టుకోలేదని, ఎవరికీ న్యాయం చేయలేదని ఆరోపించారు. “ఇది పింగళి వెంకయ్య గారికి జన్మనిచ్చిన నేల... దేశానికి జాతీయ పతాకాన్ని ఇచ్చిన నేల. 15 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను... అనుభవం సంపాదించాను... మీ సమస్యలకు పరిష్కారం ఇవ్వాలని నిలబడ్డాను. నేను 2014లో బీజేపీ, టీడీపీలకు మద్దతు ఇచ్చాను. కానీ, కొన్ని హామీల విషయంలో, ప్రత్యేక హెూదా అంశంలో వారితో విభేదించి బయటికి వచ్చాను. హామీల పైనా, ప్రజాసమస్యల పైనా నేను అంత నిబద్ధతో ఉంటాను. ఇవాళ ప్రత్యేక పరిస్థితుల వల్ల వారికి మద్దతుగా నిలుస్తున్నాం. ఏపీ భవిష్యత్తు దృష్ట్యా ఈసారి ఓటు చీలనివ్వకూడదు... వైసీపీని దించేయడమే మా లక్ష్యం. వచ్చే ఎన్నికల్లో గెలిచి జనసేన-టీడీపీ సంకీర్ణ ప్రభుత్వాన్ని స్థాపిస్తాం. గత ఎన్నికల్లో నేను గెలిచుంటే ఇవాళ డీఎస్సీ అభ్యర్థులు ఇలా ప్లకార్డులు పట్టుకుని నిలుచోవాల్సిన అవసరం వచ్చేది కాదు.

జగన్ వంటి వేల కోట్లు దోచేసిన తర్వాత కూడా ఇంకా దోచుకుంటూనే ఉన్నాడు. మీ వద్ద డబ్బులు ఉండకూడదని మీకు ఉద్యోగాలు ఇవ్వడు... నా దగ్గర డబ్బులు ఉండకూడదని నా సినిమాల టికెట్లు 5 రూపాయలు చేస్తాడు... అందరూ తన వద్ద దేహీ అనాలన్నది జగన్ ఆలోచన. జగన్ వంటి అధికార మదంతో ఉన్న వ్యక్తులను ఎలా ఎదుర్కోవాలో నాకు తెలుసు. కానీ నా వద్ద ఓట్లు కొనడానికి డబ్బులు లేవు. దయచేసి రూ.500కి, రూ.2 వేలకు ఓట్లు వేయకండి... ఈ ఒక్కసారి ఆలోచించండి. వేల కోట్లు ఉన్న వ్యక్తితో, ప్రైవేటు సైన్యం కలిగిన వ్యక్తితో, అనుభవజ్ఞులైన నేతలను కూడా జైలుకు పంపిన వ్యక్తితో నేను తలపడుతున్నాను... దీన్నిబట్టే అర్థం చేసుకోండి మీ కోసం నేను ఎంత బలంగా నిలబడుతున్నానో. నేను డబ్బు తీసుకున్నానని వైసీపీ సన్నాసులు వాగుతున్నారు. వీళ్లు డబ్బులు తీసుకుంటారు కాబట్టి నేను కూడా డబ్బులు తీసుకుంటానని అనుకుంటున్నారు. ఇదంతా పచ్చకామెర్ల వ్యవహారం. నేను కష్టపడి సంపాదించిన సొమ్ముతో పార్టీ నడుపుతున్నాను. కేవలం డబ్బు సంపాదించాలన్న ఆశ ఉంటే మాదాపూర్ ఏరియాలో 10 ఎకరాలు కొనేవాడ్ని. నా దృష్టంతా ప్రజలపైనే. రేపు ఎన్నికల్లో గెలిచి నాకు సీఎం పదవి వచ్చినా, ఇంకే పదవి వచ్చినా నా ఆలోచన అంతా అభివృద్ధి గురించే” అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# 'నమో' అంటే ఏంటో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసు

- మొదటి పేజి తరువాయి
దీటుగా బదులిచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ స్టీరింగ్ సీఎం కేసీఆర్ చేతుల్లో భద్రంగా ఉందని స్పష్టం చేశారు. 'నమో' అంటే నమ్మించి మోసం చేయడం అని తెలంగాణ ప్రజలందరికీ బాగా తెలుసని అన్నారు. రాష్ట్రంలో రైతుల రుణమాఫీయే జరగలేదని మోదీ అంటున్నారని, అంతకుమించి జోక్ ఇంకేమైనా ఉంటుందా అని వ్యాఖ్యానించారు. ఒక కొత్త రాష్ట్రం రెండు పర్యాయాలు రైతు రుణమాఫీకి చర్యలు తీసుకోవడం దేశంలో మరెక్కడా లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై మోదీ చేసిన వ్యాఖ్యలను కూడా కేటీఆర్ కొట్టిపారేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై మోదీ చెప్పినవన్నీ పూర్తిగా అవాస్తవాలని అన్నారు. “తెలంగాణ ప్రాజెక్టుల్లో చుక్క నీరు కూడా రావడంలేదని మోదీ అనడం ఆయన అజ్ఞానానికి నిదర్శనం. కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టు ప్రపంచ సాగునీటి చరిత్రలో గొప్ప మానవ నిర్మిత అద్భుతాలు. భవిష్యత్ నీటిపారుదల రంగానికి మార్గదర్శకాలు. తెలంగాణలో సాగునీటి విప్లవం కొనసాగుతోంది. తెలంగాణలో పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయలేక చేతులెత్తేసిన మీరు కూడా మాట్లాడుతున్నారా? ధాన్యాన్ని కొనకపోగా నూకలు తినమన్న కేంద్ర ప్రముఖుల మాటలు తెలంగాణ ప్రజలకు ఇంకా గుర్తున్నాయి. పదేళ్లుగా విభజన హామీలపై ఏంచేశారు? ఇప్పుడొచ్చి ఓట్ల కోసం మాట్లాడితే తెలంగాణ ప్రజలు నమ్ముతారనుకుంటున్నారా?” అంటూ కేటీఆర్ నిప్పులు చెరిగారు.

# టీఎస్ పీఎస్సీ బోర్డు మెంబర్లంతా అనర్హులే

- మొదటి పేజి తరువాయి
నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటుందని రేవంత్ రెడ్డి విమర్శించారు. కంప్యూటర్లతో పేపర్లు లీకేజీ అవుతుంటే ఐటీ మంత్రి కేటీఆర్ ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు.

మంత్రి కేటీఆర్?కు పబ్లిక్ సర్వీస్ కమిషన్, కేసీఆర్?కు కాళేశ్వరం ప్రాజెక్టు, కవితకు సింగరేణిలు ఏటీఎంలుగా మారాయిన రేవంత్?రెడ్డి ఆరోపించారు. సీఎం కార్యాలయంలో పనిచేసే వ్యక్తుల బంధువులే టీఎస్?పీఎస్సీ బోర్డులో అక్రమాలకు పాల్పడ్డారని.. వారిని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. గ్రూప్ 1 పరీక్ష విషయంతో ప్రభుత్వం తప్పులను హైకోర్టు తప్పుబట్టినా.. ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు రేవంత్ రెడ్డి.కొట్లాడి తెలంగాణను సాధించుకున్నాం గానీ.. సరియైన నాయకుడిని తెచ్చుకోలేకపోయాం.. ఇకనైనా నిరుద్యోగులు, యువత ఆలోచించాలని రేవంత్ రెడ్డి కోరారు .

# కేసీఆర్,కేటీఆర్‌కు దమ్ముంటే మోదీని కలిసి ప్రశ్నించాలి

**రాష్ట్రానికి కావాల్సిన ప్రాజెక్టుల గురించి మోదీని కలవాలని డిమాండ్**

**నేడు మహబూబ్‌నగర్‌కు వస్తున్న ప్రధాని మోదీ**

**ప్రధానికి వ్యతిరేకంగా హైదరాబాద్‌లో వెలిసిన పోస్టర్లపై రాజాసింగ్ ఆగ్రహం**



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు తెలంగాణకు వస్తున్నారు. మహబూబ్ నగర్‌లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. సీఎం కేసీఆర్ ఈసారి కూడా ప్రధానికి స్వాగతం పలకడం లేదు. ఇక, మోదీ పర్యటన నేపథ్యంలో ఆయనకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లో మరోసారి పోస్టర్లు వెలిశాయి. దీనిపై గోషామహాల్ ఎమ్మెల్యే రాజా సింగ్ స్పందించారు. ప్రధాని మోదీకి ముఖం చూపించుకోలేకనే అనవసర విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

మోదీకి వ్యతిరేకంగా పోస్టర్లు వేసి ప్రజల్లో అభాసుపాలు కావొద్దని సూచించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు దమ్ముంటే మోదీని కలవాలని అన్నారు. ప్రధానిని కలసి తెలంగాణకు కావాల్సిన ప్రాజెక్టులను కేసీఆర్ అడగాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ఏం నిధులు కావాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి ఎందుకు అడగటం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఎంఐఎం, బీఆర్ఎస్‌లు వెన్నుపోటు పార్టీలని విమర్శించారు.

# పాలేరు సీటు వదులుకోవడానికి వైఎస్ షర్మిల ఓకే.. ఒకట్రెండు రోజుల్లో ఢిల్లీ పెద్దలతో భేటీ!

**తొలుత పాలేరు సీటు కావాలని పట్టు**

**ఆమె సేవలను ఏపీలో వినియోగించుకోవాలని రేవంత్ వర్గం యోచన**

**ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి షర్మిల!**

**విలీనంపై త్వరలోనే ప్రకటన వెలువడే అవకాశం**




**హైదరాబాద్** : తన వైఎస్సార్ తెలంగాణ పార్టీని షర్మిల కాంగ్రెస్‌లో విలీనం చేయబోతున్నారంటూ ఇటీవల జరిగిన ప్రచారం ఆ తర్వాత చల్లబడింది. అటు కాంగ్రెస్ పార్టీ కానీ, ఇటు షర్మిల కానీ ఈ విషయమై ఎలాంటి ప్రకటనా చేయకపోవడంతో రానున్న ఎన్నికల్లో షర్మిల ఒంటరిగానే ప్రచారం చేస్తారని భావించారు. తాజాగా, ఈ విషయంలో మళ్లీ కదలిక వచ్చింది. షర్మిలకు తాజాగా కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చింది. రేపు, లేదంటే ఎల్లుండి ఆమె ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దలను కలవనున్నారు. ఈసారి విలీన ప్రక్రియ ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. నిజానికి వైఎస్సార్ టీపీని కాంగ్రెస్‌లో విలీనం చేసేందుకు షర్మిల అంగీకరించినా పాలేరు సీటు కోరుతుండడంతో చిక్కుముడి పడింది. షర్మిల సేవలను ఏపీలో ఉపయోగించుకోవాలని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, ఆయన వర్గం నేతలు తొలి నుంచీ చెబుతూ వస్తున్నారు. షర్మిల మాత్రం తాను పాలేరు నుంచే పోటీ చేస్తానని పట్టుబట్టడంతో చర్చల్లో ప్రతిష్ఠంభన ఏర్పడింది. అయితే, ఇప్పుడు ఆమె ఓ మెట్టుదిగి వచ్చారని, పాలేరు సీటు కాకుండా ఖమ్మం లోక్‌సభ సీటు కేటాయించాలని కోరుతున్నట్టు సమాచారం. ఇందుకు కాంగ్రెస్ పెద్దలు కూడా సుముఖంగా ఉన్నారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో షర్మిల ఢిల్లీ పర్యటన తర్వాత విలీన ప్రకటన ఉండే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

## పసుపు బోర్డు ప్రకటన.. బీజేపీ నేతల సంబరాలు

తెలంగాణకు పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధాని మోడీ ప్రకటించడంతో రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ నేతలు సంబరాలు చేసుకుంటున్నారు. నిజామాబాద్ జిల్లాలో పసుపు నీళ్లతో ప్రధాని మోదీ, ఎంపీ ధర్మపురి అరవింద్ కు అభిషేకం చేశారు. మోర్తాడ్ మండల కేంద్రంలో మోడీకి పాలాభిషేకం చేశారు ఆర్మూర్ పట్టణంలో బీజేపీ నేతలు బ్యాండు బాజాలతో రోడ్లపై టపాసులు కాల్చారు. పసుపుతో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ డ్యాన్సులు చేశారు. ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మాల్ ముందు టపాసులు పేలుస్తూ సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి మామిడిపల్లి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని తాహసిల్ చోలేరస్తా దగ్గర బీజేపీ నేతలు టపాసులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. జగిత్యాల నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. మోడీకి పసుపుతో అభిషేకం చేశారు. ర్యాలీలతో హెూరెత్తించారు. బీజేపీ మాట నిలబెట్టుకుందని చెప్పారు.

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
సోమవారం | మేడ్చల్
2 అక్టోబర్ 2023
www.subhatelangana.in


# స్వచ్ఛ హీ సేవా,కార్యక్రమంలో పాల్గొన్న కొత్తరామచంద్రు

- భారతీయ జనతా పార్టీ నాయకులు కొత్త రామచంద్రు



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో బిజెపి పార్టీ నాయకులు కొత్త రామచంద్రు స్వచ్ఛ హి సేవా కార్యక్రమంలో పాల్గొని గ్రామ పంచాయితీ సిబ్బందితో కలిసి పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగింది, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక గంట స్వచ్ఛ కార్యక్రమాన్ని దిగ్విజయంగా విజయ వంతం చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో గ్రామ సిబ్బంది నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసిన పులిగిల్ల కాంగ్రెస్ నాయకులు



**వలిగొండ శుభ తెలంగాణ :**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాశం స్వామి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పల్సం భాస్కర్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జక్క దామోదర్ రెడ్డి వలిగొండ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పలు అభివృద్ధి కార్యక్రమాలపై, రాజకీయాల గురించి చర్చించడం జరిగింది. రాబోయే ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి ఒక్క గ్రామ శాఖ నుంచి అందరూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఆయన సూచించారు.

# మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన దుబ్బాక ఆకాష్ రెడ్డి



**చౌటుప్పల్. అక్టోబర్ 1. శుభ తెలంగాణ :**చౌటుప్పల్ పురపాలక పరిధి లక్కారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బద్రి వెంకటేష్ మరణించిన విషయం తెలుసుకొని ఆకాష్ ప్రజా ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డి ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.

# ప్రధానమంత్రి చిత్రపటాని కి పాలాభిషేకం.


- గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు.గుగులోతు రాంబాబు నాయక్.



**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :**భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గుగులోతు రాంబాబు నాయక్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం పాలమూరు జిల్లా వేదికలో ప్రకటన చేసిన గిరిజన విశ్వవిద్యాలయం (సమ్మక్క, సారలమ్మ విశ్వవిద్యాలయం) ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఎన్నో సంవత్సరాల కల గిరిజనుల అభివృద్ధి కోసం ఈ విశ్వవిద్యాలయం ద్వారా ఆదివాసి ,గిరిజన కుటుంబాలలో ఉన్నత చదువుల కల నెరవేరుతుందని అన్నారు. మోడీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని మోడీ మాట ఇస్తే పని అవుతుందన్న విశ్వాసం ప్రజల్లో ఉందని అందుకే రైతులలో కూడా ఆనందం వెల్లువిరుస్తుందని బిజెపి ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుతో రైతుల కష్టాలు కూడా నెరవేరుతాయని అన్నారు. తెలంగాణ ప్రాంత అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని భవిష్యత్తు తరాలకు భారతీయ జనతా పార్టీ భరోసాగా ఉంటుందని రానున్న రోజులలో తెలంగాణ అభివృద్ధి జరగాలంటే భారతీయ జనతా పార్టీని ఆదరించాలని గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గుగులోతు రాంబాబు నాయక్ ఆన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గుగులోతు రాంబాబు నాయక్ గారు,గుండెంగ సర్పంచ్ రవి. సింగ్ రాథోడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మేరెడ్డి సురేందర్,చెల్పూరి శ్రీశైలం, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి భాస్కర్ నాయక్,పడాల నాగరాజు, గుండెబోయిన మల్లేష్, అరవింద్ నాయక్, కోరే అనిల్, రాసామల్ల వెంకన్న, గడిల రాజు, మడి పెద్ది శ్రీను, చల్ల శ్రావణ్, తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- కుంభం అనిల్ కుమార్ రెడ్డి
- 6 గ్యారంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తాం
- కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవాన్ని తెస్తాం




**వలిగొండ శుభ తెలంగాణ :**కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకువచ్చి రానున్న రోజుల్లో ఈ అసెంబ్లీ ఎన్నికలలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 సీట్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలపై కాబోయే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ,బట్టి విక్రమార్కలు ఈ ఆరు గ్యారెంటీ పథకాలపై సంతకాలు చేశారని ఈ 6 గ్యారంటీలలో భాగంగా గృహలక్ష్మి కింద ఇల్లు,500 రూపాయలకే గ్యాస్ కనెక్షన్ రైతు భరోసా పై15వేల రూపాయలను, చేయూత పెన్షన్ ద్వారా 4000 రూపాయలు ఇస్తామని, యువ వికాసం ద్వారా 5 లక్షల రూపాయల భరోసాను కూడా అందిస్తామని ఆయన అన్నారు. 2018 ఎన్నికలలో కొద్ది మెజార్టీతో ఓడిన ఎన్నికలలో కచ్చితంగా భారీ మెజార్టీతో గెలుపొందుతామందనే ధీమాతో కార్యకర్తలు ఉండాలని వారు అన్నారు. దీనికోసం ప్రతీ కార్యకర్త ప్రతి నాయకుడు ఒక సైనికుల్లాగా పని చేయాలని వారిని ఉద్దేశించి సోమవారం రోజున గాంధీ జయంతి సందర్భంగా భువనగిరిలో జరిగే భారీ బైక్ ర్యాలీకి కాంగ్రెస్ కార్యకర్తలంతా భారీ ఎత్తున హాజరవ్వాలని ఆయన ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ శాఖ ల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 5 న కలెక్టర్ ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేయండి

**కలెక్టరేట్ ముట్టడి కరపత్రాల ఆవిష్కరణలో జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్**




**శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం:... గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ మరింత వేగవంతం చేసి, లబ్ధిదారులందరికీ గొర్ల పంపిణీ వెంటనే అందజేయాలని, అక్టోబర్ 5వ తేదీన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. ఆదివారం బయ్యారం మండల కేంద్రంలో జిఎంబిఎస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల మోహన్ రావు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అశోక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభిస్తారని ఆశతో అప్పు తెచ్చి ఇప్పటివరకు మహబూబాబాద్ జిల్లాలో 4000 మంది లబ్ధిదారులు గొర్రెల కోసం డీడీలు కట్టి నెలలుగా ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు,ప్రభుత్వం గొల్లకురుమలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ప్రభుత్వానికి సూచించారు. నెల్లికుదురు గ్రామంలో కూడా 45 మంది లబ్ధిదారులు ఒక్కొక్కరికి 43, 750 రూపాయలు చొప్పున డీడీలు తీయడం జరిగింది. బంగారం కుదరవబెట్టి అప్పులు తెచ్చి డీడీలు కట్టారు. గోర్ల పంపిణీ చేయడంలో మాత్రం అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల వారు గొర్రెలు వస్తాయో రావు అని ఆందోళన చెందుతున్నారు. గొర్రెలు పంపిణీ చేయాలని ఎమ్మెల్యే ను కలవగా గ్రామంలో ఉన్న యాదవులు అందరూ బిఆర్ఎస్ కండువా కప్పుకోవాలని, బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తానని ప్రమాణం చేయాలని అంశాలు పెడుతున్నాడని వారు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న గొర్రెల పంపిణీలో ఎమ్మెల్యేల మంత్రుల ప్రమేయం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా రాజకీయ జోక్యం లేకుండా గొర్రెలు పంపిణీ చేయాలని లేనియెడల గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 5వ తేదీ న జరిగే జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని గొల్ల కురుమలు గొర్రెల పెంపకం దారులు నాయకులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరుతున్నాం. ఇంకా ఈ కార్యక్రమంలో మండల జిఎంపిఎస్ గౌరవ అధ్యక్షులు నదునూరి లింగయ్య, ఉపాధ్యక్షులు బయ్య, శ్రీను, కేస సందీప్, నిమ్మల లింగయ్య, సోమనబోయిన రాజు, జెట్టి ఉమా శంకర్, జక్కుల యాకయ్య, నిమ్మల అనిల్, కేస మునేందర్, సింగం నాగన్న, ఎనుగుల పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడి ఎన్నిక కార్యాలయం ప్రారంభం.



**శుభ తెలంగాణ :**గూడూరు మండలంలోనీ ఉమ్మడి గ్రామపంచాయతీ అయిన అప్పరాజుపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా అజ్మీర.భరత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అజ్మీర భరత్ సేవలు కాంగ్రెస్ పార్టీ కి కావాలని గ్రామంలో ఉన్న చిన్న, పెద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అందరిని కలుపుకొని ముందుకు నడిచే తత్వం గల నాయకుడు అజ్మీర భరత్ అని ముఖ్యఅతిథిగా వచ్చిన నూనావత్.రమేష్ నాయక్ తెలుపుతూ, అప్పరాజుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని రమేష్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించి రిబ్బన్ కట్ చేయడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి 300 మందితో అప్పరాజుపల్లి గ్రామంలో పార్టీ కార్యాలయ ప్రారంభ సంబరాలు జరుపుకున్నారు.ఆ గ్రామంలోని ప్రతి వీధి తిరుగుతూ సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ఇంటింటికి తెలుపుతూ రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ కాంగ్రెస్ పార్టీకి అందించాలని ప్రజలను నూనవత్.రమేష్ నాయక్ కోరడం. జరిగింది.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బీరం.శ్రీపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు యాకయ్య, కాంగ్రెస్ పార్టీ ఓ బి సి సెల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు, ఓబిసి మండల అధ్యక్షులు యాకయ్య, సీనియర్ నాయకులు, ఎస్.కె బాబు, యాదగిరి,వెంకటేశ్వర్లు,యూత్ అధ్యక్షులు రాకేష్,ఎన్ ఎస్ యుఐ గ్రామ అధ్యక్షులు కార్తీక్, బండి వీరయ్య,కొర్రదేవ, తాటి శ్రీను,బలు,వీరన్న, లక్ష్మీనారాయణ, మహేందర్, బూత్ అధ్యక్షులు అశోక్, రసాల ఐలయ్య,రవి, కోటయ్య, సాయిబాబా మొరాలి అంకుష్, తదితరులు పాల్గొన్నారు.

# కంచనపల్లిలో విఘ్నేశ్వర మండపం వద్ద అన్నదాన కార్యక్రమం




ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్
గణేష్ నగర్ కాలనీవాసుల ఆధ్వర్యంలో

**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని కంచనపల్లి గ్రామంలో గణేష్ నగర్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అదేవిధంగా విగ్రహ దాత మోర వెంకటరెడ్డి సౌజన్య, లడ్డు దాత పెద్దిటి సత్తిరెడ్డి, పన్నాల రామరాజు రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు గణేష్ నగర్ కాలనీవాసులు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ యువత గణేష్ నగర్ కాలనీవాసులు అంతా హాజరయ్యారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 90 కి పైగా సీట్లు..

- తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం..
- టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి..
- ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ లో భారీగా చేరికలు






**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 90 కి పైగా సీట్లను కైవసం చేసుకుని అధికారంలోకి వస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి దీమా వ్యక్తం చేశారు. ఆదివారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం, గున్ గల్, తాడిపత్రి, కురుమిద్ద గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని మల్ రెడ్డి రంగారెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఏ సర్వే చూసినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తేల్చి చెప్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో 90 పైగా అసెంబ్లీ సీట్లను కైవసం చేసుకొని అధికారాన్ని చేపట్టడం ఖాయమని స్పష్టం చేశారు. ప్రజలు పుటకో మాట చెప్పే.. ముఖ్యమంత్రి కేసీఆర్ గద్దె దించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. అనేక పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి గ్రామంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల స్థలాలు అందజేస్తామని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల కార్డును ప్రజలంతా తమ వద్ద ఉంచుకోవాలని.. వాటిని ప్రతి కుటుంబానికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు, ఎంపీపీలు, చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ గ్రేవ్ యార్డ్ ను వెంటనే రద్దు చేయాలి..

- జీవో నెంబర్ 94ను వెంటనే రద్దు చేయాలి..



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :**ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అబ్దుల్లాపూర్మెట్ మండలంలో మజీద్పూర్ గ్రామంలో జీవో నెంబర్ 94, సర్వేనెంబర్ 253 లోని 20 ఎకరాలలో నిర్మించనున్న మైనార్టీల గ్రేవ్ యార్డును రద్దు చేయాలని గ్రామ సర్పంచ్ పోచంపల్లి సుధాకర్ రెడ్డి, ఎంపిటిసి మేడిపల్లి బాలమ్మ, బాటసింగారం రైతు సేవా సహకార సంఘం చైర్మన్ లెక్కల విఠల్ రెడ్డి, మజీద్పూర్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎడ్ల మహేందర్ ముదిరాజ్, గ్రామ పెద్దలు, యువకులతో కలసి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి నీ కలిసి వినతి పత్రం సమర్పించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వేరే భూమి కేటాయించేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ భూమిని గ్రామ అవసరాలకు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.

# నారాయణఖేడ్ లో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

**బీజేపీ అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప**



**శుభ తెలంగాణ :**ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి యువకులు బీజేపీ పార్టీలో చేరుతున్నారని రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప అన్నారు. సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని దెగుల్ వాడి గ్రామంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల నాయకులు,యువకులు సంగప్ప ఆధ్వర్యంలో ఆదివారం రోజు బీజేపీ పార్టీ తీర్థం తీసుకున్నారు.వారికి సంగప్ప బిజెపి కండువా కప్పి సాధారంగా పార్టీ లోని ఆహ్వానించారు.ఈ సందర్బంగా బీజేపీ అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప మాట్లాడుతూ.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో మరియు కేంద్రంలో బిజెపి పార్టీ డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని సంగప్ప అన్నారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయం పార్టీ బీజేపీ నే అని అన్నారు.అవినీతి, భూ కబ్జాలకు కేరాఫ్ బీఆర్ఎస్ అని, అన్నారు.బీజేపీ పార్టీ అధికారంలోకి రాంగానే కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపడం ఖాయమని అయన పేర్కొన్నారు.ఓటమి భయంతోనే కేసీఆర్ కు జ్వరం వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓటు వేస్తే బీఆర్ఎస్ కు అమ్ముడు పోతారని,బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ఒక్కటే అని సంగప్ప అన్నారు. ఖేడ్ లో బీజేపీ జెండా ఎగురడం ఖాయమని సంగప్ప దీమా వ్యక్తం చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల యువత అధ్యక్షులు కురుమ నాగేష్, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆకాష్ ప్రజా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రైవేటు ఉపాధ్యాయులకు ఘన సన్మానం



- ఉత్తమ గురువులకు సత్కారాలు
- సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఉన్నతమైంది
- దుబ్బాక ఆకాష్ రెడ్డి

**చౌటుప్పల్ . శుభ తెలంగాణ :**సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఉన్నతమైంది. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో వారి కృషి ఎనలేనిదని ఆకాష్ ప్రజా ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని రత్నానగర్ శ్రీ మేధా జూనియర్ కళాశాల ఆవరణలో ఆకాష్ ప్రజా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ ప్రైవేట్ టీచర్ల సంఘం అధ్యక్షులు కానుగు సతీష్ అధ్యక్షతన గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆకాష్ ప్రజా ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి మెమొంటోళ్లు , ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ఆయన చేతుల మీదుగా అందజేసి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దుబ్బాక ఆకాష్ రెడ్డి మాట్లాడుతూ విద్య నేర్పిన గురువులను తన చేతుల మీదుగా సన్మానించడం తనకు ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు. నవ సమాజ స్థాపనలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని అన్నారు. అలాంటి గురువులను ప్రతి ఒక్కరు గౌరవించుకోవాలని అన్నారు. ఒక వ్యక్తి భవిష్యత్ నిర్మాణం కొరకు తన జీవితాన్ని అర్పించే గొప్ప వ్యక్తి ఉపాధ్యాయుడు అని కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయ సన్మానోత్సవం సందర్భంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుణమోని ఐలయ్య, సభ్యులు కోనేటి నరేష్ ,కొనని వెంకటేశం, ధీరావత్ నాగు, ఆకాష్ ప్రజా ఫౌండేషన్ డైరెక్టర్స్ నాగరాజు రెడ్డి ,శంకర్, శివ, జంగారెడ్డి, సందీప్, ఉపాధ్యాయులు రాజు, నాగమణి ,శిల్ప, శ్రీదేవి,నర్మద తదితరులు పాల్గొన్నారు.

# ర్యాకల్ పాఠశాలలో గ్రంథాలయ ఏర్పాటు



**శుభ తెలంగాణ :**సర్వోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ మండల పరిధిలోని ర్యాకల్ ఉన్నత పాఠశాలలో ఆదివారం రోజు గ్రంథాలయ ప్రారంభోత్సవం చేసిన %ణతీ%. సుధాకర్ నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే ర్యాకల పాఠశాల గత ఏడాది నుండి చంద్రశేఖర్ ఆచార్య కృషితో రాత్రివేళ సముదాయాల వారీగా చదువులు, ప్రతినిత్యం ఉదయం ఎనిమిది గంటలకే పాఠశాలకు విద్యార్థులు రావడం అత్యుత్తమ ఫలితాలు సాధించడం ఇలా ప్రత్యేక గుర్తింపు పొందడం తనని ఎంతో ఆకట్టుకున్నదని, వారు అడగడంతోనే గ్రంథాలయంను సర్వోదయ ఫౌండేషన్ ఏర్పాటుకి కృషి చేసిందనారు. ఇప్పటి వరకు 25 గ్రంథాలయాలు ప్రారంభించామన్నారు. డిఆర్డిఏ పిడి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో ఎన్సిసి మాదిరిగానే విద్యార్థులు డ్రెస్ కొడ్ తో గౌరవ వందనం ఇవ్వండం, క్రమశిక్షణతో విద్యార్థులు చదవడం, ఇంత మంచి ఉపాధ్యాయులు ఉండడం గొప్ప వరం అన్నారు. అదేవిదంగా పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి కోసం లక్ష రూపాయలు ప్రకటించిన ( %జుచీ% స్పెషలిస్ట్ ) డాక్టర్ సురేష్ మరియు మా విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా పాఠశాల మైదానంతా సరిపోయే గ్రీన్ మ్యాట్ ను అందచేయనున్నట్లు కళాశాల ప్రాచార్యులు కళింగ కృష్ణ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్ , సర్పంచ్ సుజాత గుండ్రెడ్డి, మాజీ సర్పంచులు రాజు పటేల్,అంజయ్య, సర్వోదయ ఫౌండేషన్ రాజేష్ సక్సేన,వైద్యులు ఉపేందర్,సురేష్, ప్రధానోపాధ్యాయులు గోపాల్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ఆచార్య, నర్సింలు,దత్తు,హనుమాన్లు, లక్ష్మణ్,పాండు, భూమయ్యలు పాల్గొన్నారు.

# అక్టోబర్ 5న షాద్ నగర్ కు మంత్రి "కేటీఆర్" రాక


- కొత్తూరు, షాద్ నగర్ మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- సుమారు 100 కోట్లతో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం
- షాద్ నగర్ మున్సిపాలిటీలో 1700 ఇండ్ల పంపిణి
- కొత్తూరు మున్సిపాలిటీలో 60 ఇండ్ల పంపిణీ
- రూ. 3.5 కోట్లతో కొత్తూరు మున్సిపాలిటీ భవనం ప్రారంభోత్సవం
- షాద్ నగర్ లో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు



రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం **శుభ తెలంగాణ :**షాద్ నగర్ నియోజకవర్గ చరిత్రలో మరో సువర్ణ అధ్యాయం మొదలు కాబోతుంది. ప్రతిపక్షాల, విమర్శకుల నోరు మూయించే విధంగా అధికార బీఆర్ఎస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు భారీ నజరానా ఇవ్వబోతుంది. నియోజక వర్గంలో షాద్ నగర్ మున్సిపాలిటీ, కొత్తూరు మున్సిపాలిటీలలో కలిపి మొత్తం 1760 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి పేద ప్రజలకు పంచబోతుంది. అక్టోబర్ 5వ తేదీన షాద్ నగర్ నియోజకవర్గం తారక రామారావు (కేటీఆర్) రాబోతున్నారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ నేతృత్వంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టపోతున్నారు. మంత్రి కేటీఆర్ పర్యటనకు సర్వం సిద్ధమైంది. ప్రధానమంత్రి మోడీ పాలమూరు జిల్లా రాక తర్వాత మంత్రి కేటీఆర్ విశిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. సుమారు 100 కోట్లతో నిర్మించిన 1760 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి మంత్రి కేటీఆర్ సిద్ధమయ్యారు. అంతేకాకుండా కొత్తూరు మున్సిపాలిటీ భవన నిర్మాణాన్ని ప్రారంభించబోతున్నారు. 3.5 కోట్లు వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించినట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు పేర్కొన్నాయి. కోటి రూపాయల వ్యయంతో బంజారా భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయబోతున్నారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా భారీ బహిరంగ సభను షాద్ నగర్ లో ఏర్పాటు చేయబోతున్నారు.

# వివిధ పార్టీల నాయకులు స్వచ్ఛందంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక..

**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం**



**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 90 కి పైగా సీట్లను కైవసం చేసుకుని అధికారంలోకి వస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం తొర్రూర్ క్యాంప్ ఆఫీస్ లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని గున్ గల్ గ్రామం నుంచి వివిధ పార్టీలకు చెందిన నాయకులు స్వచ్ఛందంగా మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని మల్ రెడ్డి రంగారెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఏ సర్వే చూసినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో 90 పైగా అసెంబ్లీ సీట్లను కైవసం చేసుకొని అధికారాన్ని చేపట్టడం ఖాయమని స్పష్టం చేశారు. ప్రజలు పుటకో మాట చెప్పే.. ముఖ్యమంత్రి కేసీఆర్ గద్దె దించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. అనేక పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి గ్రామంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల స్థలాలు అందజేస్తామని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల కార్డును ప్రజలంతా తమ వద్ద ఉంచుకోవాలని.. వాటిని ప్రతి కుటుంబానికి అందజేస్తామని తెలిపారు. పార్టీలో చేరిన వారు సిహెచ్. మధుసూదన్, డి. రాములు, కే. అంజయ్య, సిహెచ్. శేఖర్, పి. నరసింహ, సిహెచ్. బాలరాజు, సిహెచ్. నరసింహ, పి. నరసింహ, సిహెచ్. నరసింహ, పి. మధుసూదన్, ఎం. శేఖర్, బి. లక్ష్మణ్, డి. శివ, సిహెచ్. శ్రీనివాస్, సిహెచ్. మహేష్ సిహెచ్. భరత్, సిహెచ్. జగన్నాథ్ చేరినారు.

# ఘనంగా మునగనూరులో ఈద్ మిలాద్ - ఉన్ - నబీ వేడుకలు...



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూరు గ్రామంలో మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని ఈద్ మిలాద్ - ఉన్ - నబి వేడుకలు ఎండి. సద్దాం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1వ వార్డు నందు జరిగిన కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, 15వ వార్డు కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, 1వ వార్డు కౌన్సిలర్ తాళ్లపల్లి సంగీత మోహన్ గుప్తా పాల్గొన్నారు. అనంతరం వారిని ముస్లిం సోదరులు శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిలాద్ - ఉన్ - నబీ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. హిందూ ముస్లింలు సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలన్నారు. ఈద్ మిలాద్ - ఉన్ - నబీ సంప్రదాయం ప్రకారం శరపథ్ ను స్వీకరించి అందరికీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరి, శివ, వీరేష్, ఎండి రాక్, అనామ్, శ్రీను, రమేష్ గౌడ్, నాగరాజు, అయాన్, సపలి, నూర్ భాష, ఆసద్, అజ్మద్, బాబా, అఫ్రీద్, ఆర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ: వాకిటి అనంతరెడ్డి

**డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి**



**వలిగొండ శుభ తెలంగాణ :**తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలా ఆరు గ్యారంటీలతో సంక్షేమ పథకాల వలన తెలంగాణ ప్రజల జీవితాలు సస్యశ్యామలం అవుతాయని యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మహిళలకు మహాలక్ష్మి పథకం రైతులకు రైతు భరోసా పథకం. నిరుపేదలకు గృహజ్యోతిపథకం. ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు పథకం చేయుత చదువుకున్న విద్యార్థులకు యువా వికాస సంక్షేమ పథకం అద్భుతమైన ఈ సంక్షేమ పథకాలు వలన తెలంగాణ బంగారు తెలంగాణ గా మారుతుందని.

ఇది తెలంగాణ ప్రజలు గమనించి రాబోయే ఎలక్షన్లలో తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలంటే తెలంగాణ ప్రజల బ్రతుకులు మారాలంటే చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మాట్లాడినారు.

# జగన్‌ను శాశ్వతంగా కటకటాల్లోకి నెట్టే రోజు దగ్గర్లోనే ఉంది: ప్రత్తిపాటి

- పార్టీ ప్రచార ఖర్చులు కూడా ప్రజలపై రుద్దుతున్న ఏకైక పార్టీ వైకాపా: ప్రత్తిపాటి
- రాజమహేంద్రవరంలో భువనేశ్వరి దీక్షా ఏర్పాట్లు పరిశీలించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**అవినీతి పార్టీతో అడ్డదారుల్లో అందలమెక్కిన సీఎం జగన్‌కు సరైన రీతిలో బుద్ధిచెప్పే రోజు దగ్గర్లోనే ఉందని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. జగన్‌ను శాశ్వతంగా కటకటాల్లోకి నెట్టే రోజు అతి దగ్గర్లోనే ఉందన్నారు. తను చేసిన తప్పులన్నింటికీ జైల్లో కూర్చొని పశ్చాత్తాపపడడం మినహా ఈ సైకో ఇక చేయగలిగేది కూడా ఏమి ఉండబోదన్నారు. తెదేపా అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రేపు రాజమహేంద్రవరంలో నారా భువనేశ్వరి చేపట్టనున్న నిరాహార దీక్ష ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ జోన్-2 ఇన్‌ఛార్జిగా ఉన్న ప్రత్తిపాటి పరిశీలించారు. సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఇతర నేతలతో కలిసి రాజమహేంద్రవరంలోని క్వారీ సెంటర్ సమీపంలో దీక్షా ఏర్పాట్లను ప్రత్తిపాటడి పరిశీలించారు. భువనేశ్వరి దీక్ష విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన చర్యలపై నేతలతో చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రేపు కోరుకొండ రోడ్‌లోని క్వారీ సెంటర్ సమీపంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు భువనేశ్వరి నిరసన దీక్ష చేపట్టనున్నారని తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా రేపు జైలులో చంద్రబాబు, దిల్లీలో నారా లోకేశ్ నిరసన దీక్ష చేపడతారని వెల్లడించారు. నెత్తిన 35 కేసులు పెట్టుకుని బెయిల్ ఉన్న ప్రిజనరీ గద్దెపై ఉంటే చంద్రబాబు లాంటి విజనరీలు జైళ్లలో మగ్గాల్సి వస్తుందని, ప్రజలంతా కూడా ఈ పరిణామాలను గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ దుర్మార్గపు పాలన అంతమయ్యే రోజు త్వరలో వస్తుందని, ప్రస్తుతం అధికారం నెత్తికెక్కి ప్రవర్తిస్తున్న వారంతా ఆ రోజు



సమాధానం చెప్పక తప్పదన్నారు. ఈ సందర్భంగానే ప్రస్తుతం వైకాపా ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంపైనా విమర్శలు గుప్పించారు. పార్టీ ప్రచారం ఖర్చులు కూడా ప్రజల నెత్తినే రుద్దుతున్న ఏకైక పార్టీ దేశంలో బహుశా వైకాపా ఒక్కటే కావొచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గడిచిన నాలుగున్నరేళ్లుగా సలహాదారులను, కన్సల్టెంట్లనీ, ఫీల్డ్ స్టాఫ్ అని వందల కోట్లు దోచిపెట్టిన జగన్ ఇప్పుడు మరింత సిగ్గు విడిచి ప్రవర్తిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ప్రభుత్వ కార్యక్రమం పేరు చెప్పి వైకాపా, జగన్ వ్యక్తిగత ప్రచారం చేపట్టారన్నారు. ఐప్యాక్ చెప్పినట్లల్లా ఆడుతూ జగన్ ఇలా ఎన్ని కుయుక్తులు పన్నినా ఫలితం ఉండబోదన్నారు. ప్రపంచంలో స్థిరపడిన ప్రతి తెలుగువాడు తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తున్నారన్నారు. లక్షలాది గొంతుకలు ఏకమై బాబుకు మేమున్నామని భరోసా ఇస్తున్నాయన్నారు. జగన్ ఎన్ని కుట్రలు పన్నినా 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని, వైకాపాకు మోత మోగించడం తథ్యమని అన్నారు.

## స్వచ్ఛత లీగ్ 2.0లో భాగముగా "ఏక్ తారీకే ఏక్ గంట" కార్యక్రమము



**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**చిలకలూరిపేట మునిసిపల్ కమీషనర్ సి. హెచ్ గోవిందా రావు ఆధ్వర్యంలో చిలకలూరిపేట %=ుజ% బస్ స్టాండ్ నందు శ్రమదన్ కార్యక్రమము నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథి గా మున్సిపల్ చైర్మన్ షేక్. రాఫాని , పాల్గున్నారు శ్రమదానం లో భాగముగా బస్ స్టాండ్ పరిసరప్రాంతలను మునిసిపల్ చైర్మన్ , కమీషనర్ , %=ుజ% డిపో మేనేజర్ శుభ్రపరిచే కార్యక్రమము చెప్పటారు ఈ సందర్బంగా మునిసిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుకోవాలి అని పరిసరాలు పరిశుభ్రముగా ఉంటేనే మనము ఆరోగ్యముగా ఉండగలము అని తెలియజేసారు ఈ శ్రమదానం కార్యక్రమము పురపాలక సంఘం పరిధిలోని అన్ని వార్డుల నందు చేపట్టాడము జరుగుచున్నది అని తెలియజేసారు అదే విధముగా మునిసిపల్ కమీషనర్ మాట్లాడుతూ ఏక్ తారీకే ఏక్ గంట" కార్యక్రమము లో భాగముగా %=ుజ% బస్ స్టాండ్ నందు పరిసరాలను పరిశుభ్రముగా చేయు కార్యక్రమం చేపట్టడం జరిగినది అని అదే విధముగా ప్రజలు అందరూ మీ యెక్క పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుకోవాలి అని మూడు చెత్త బుట్టాలను ఉపయోగించుకోవాలి అని రోడ్ల పై మరియు కాలువల నందు చెత్త పడవేయకుండా చెత్త బుట్టాలను ఉపయోగించుకోవాలి అని తెలియజేసరు, అదే విధముగా రజక కాలనీ లోని మునిసిపల్ స్కూల్ నందు జగిల్ క్లియర్ఎన్స్ చేసి స్కూల్ పరిసరాలను పరిశుభ్రంగా చేయడం జరిగినది

ఈ కార్యక్రమము లో వీరితో పాటు గా వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, 7వార్డు కౌన్సిలర్ చెవిటిగంటి పార్వతి , 9వార్డు కౌన్సిలర్ చింతపల్లి విల్సన్, శానిటరి ఇన్స్పెక్టర్ షేక్.ఇస్మాయిల్ , మున్సిపల్ సిబ్బంది పాల్గున్నారు.

## స్వచ్ఛభారత్ లో పాల్గొన్న రాష్ట్ర బిజెపి నాయకులు అన్నం శ్రీనివాసరావు



**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**చిలకలూరిపేట నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ నాయకులు రాష్ట్ర ఓబిసి ప్రోగ్రాం కన్వీనర్ అన్న శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం నందు నిర్వహించినారు ఈ సందర్భంగా భారత దేశంలో దేశవ్యాప్తంగా ఈరోజు నరేంద్ర మోడీ గారి పిలుపు అందుకొని స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమం వలన అనేక రకాలుగా ప్రజలకు ఉపయోగాలు ఉన్నాయని అనేక రకాల ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరిచే విధంగా ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు ఓబీసీ మోర్చా ఆఫీస్ సెక్రటరీ గుమ్మ బాలకృష్ణ క్రియాశీల సభ్యులు సాల్మన్ ఓబీసీ పట్టణ కార్యదర్శి జే రాయుడు స్థానిక బస్టాండు కార్మికులు పాల్గొన్నారు

## "ఏక్ తారీకు ఏక్ గంట" కార్యక్రమాన్ని చేపట్టిన మండల అధికారులు,వైసీపీ నాయకులు



**యర్రగొండపాలెం ఇంఛార్జి శుభ తెలంగాణ :** యర్రగొండపాలెం పట్టణం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా "ఏక్ తారీకు ఏక్ గంట" కార్యక్రమాన్ని పరిసరాలు శుభ్రత కార్యక్రమంలో ముందుగా యర్రగొండపాలెం పంచాయతీ కార్యాలయం నుండి ర్యాలీ ద్వారా సంపూర్ణ స్వచ్ఛ గ్రామం ప్రాముఖ్యతను వివరించారు. అధికారులు వైసీపీ నాయకులు రోడ్డు పై ఉన్న చెత్తను శుభ్రం చేస్తూ ఇందులో భాగంగా శ్రమదాన్ పై గ్రామాల్లో పరిశుభ్రతపై రాష్ట్ర వ్యాప్త ప్రచారం ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం ఈ ఓ ఆర్డి రాజశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొప్పర్తి ఓబుల్ రెడ్డి, పుల్లలచెరువు మండల పార్టీ అధ్యక్షులు సుబ్బారెడ్డి, జెడ్పీ టి సి చేదూరి విజయ్ భాస్కర్, మండల సచివాలయ కన్వీనర్ సయ్యద్ జబివుల్లా, పిడిసిసి బ్యాంక్ డైరెక్టర్ మూడమంచు బాలగురవయ్య, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆగ్రహంలో వైసీపీ కొట్టుకుపోతుంది

### 19వ రోజు రిలే దీక్షలలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల






**గిద్దలూరు శుభ తెలంగాణ :**రాష్ట్రంలో వైసీపీ చేస్తున్న అరాచక పాలనను, రాజకీయ కక్ష సాధింపు చర్యలను ప్రజలంతా వ్యతిరేస్తున్నారని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ నిన్న తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మోత మోగిద్దాం కార్యక్రమంలో ప్రజలు, మహిళలు, చిన్న పిల్లలు స్వచ్ఛందంగా పాల్గోని బాబు కి మద్దతుగా నిలిచారన్నారు. తాడేపల్లి ప్యాలెస్ లో ఉన్న సైకో ముఖ్యమంత్రి కొంప అదిరేలా రాష్ట్ర ప్రజలు మోత మోగించారని జగన్ రెడ్డి చేస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్యలను దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖులు వ్యతిరేస్తున్నారని రాబోవు రోజుల్లో ప్రజా ఉద్యమంలో జగన్ సర్కార్ కొట్టుకుపోవటం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షేక్ పెద్ద మస్తాన్, బీసీ నాయకులు కుసుమాల మహానంది యాదవ్, పాముల వెంకట రమణ యాదవ్, మైనార్టీ అధ్యక్షులు షేక్ అహ్మద్ బాషా, పార్లమెంట్ నాయకులు గోపారపు గోపాల్ రెడ్డి, షేక్ మహబూబ్ బాషా, రాష్ట్ర ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి గోన న్నకేశవులు పార్లమెంట్ ఎస్టీ. సెల్ నాయకులు ఇస్లావత్ అశోక్ నాయక్, బీసీ నాయకులు బొందలపాటి రమణ, బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, బిల్లా రమేష్ యాదవ్, కెవిఎస్ గౌడ్, ఖాదర్ బాషా, వెంగయ్య, మైనార్టీ నాయకులు బద్రి బాషా, సుబ్బారాయుడు, సతీష్ మరియు టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడదల కోసం పేటలో హెూమం - అండగా ఉంటామన్న ఆర్యవైశ్యులు




**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టుకు నిరసనగా చిలకలూరిపేటలో 19వ రోజు రిలే దీక్షలు కొనసాగాయి.

మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల సమక్షంలో జరిగిన దీక్షల్లో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

చంద్రబాబు జైలు నుంచి క్షేమంగా విడుదలై సీఎం కావాలని ఆకాంక్షిస్తూ వేదపండితుల మంత్రో చ్చారణ తో శ్రీలక్ష్మి గణపతి , శత్రుబంధన విమోచన సుదర్శన హెూమం , శ్రీ రామ అపోద్ధరకం హెూమం, ధన్వంతరి మృత్యుంజయ హెూమం,నవగ్రహ హెూమం, శత్రు పలాయనహెూమం,రుద్ర మన్య రుద్రం హెూమం,చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు మాట్లాడుతూ, ఎలాంటి ఆధారాల్లేకుండా కేసులు పెట్టడమే కాకుండా ఈ వయసులో జైలులో పెట్టి హింసిస్తున్నారని నేతలు మండిపడ్డారు. విధ్వంసంతో మొదలైన పాలన రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసిందని ఆరోపించారు నేతలు

కేసులతో మొదలైన ఉద్యమం చంద్రబాబు సీఎం అయ్యే వరకు కొనసాగిస్తామని నేతలు శపథం చేశారుఆర్యవైశ్యులంతా చంద్రబాబుకు అండా ఉంటున్నారని టీడీపీ విజయానికి తమ వంతు పాత్ర పోషిస్తారని యాగం సాక్షిగా నేతలు మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుర్రం సాంబశివరావు , చేవూరు కృష్ణమూర్తి, వెల్లంపల్లి రవిశంకర్ , కొత్త కోటేశ్వరావు , రాచమల్లు బద్రి , మద్ది అప్పారావు , సాతులూరి శ్రీనివాస్ , అయినవోలు రాధా , రాచమల్లు సూర్య రావు, అమర రమాదేవి ,బొచ్చు ఓంకార దేవి , కౌన్సిలర్స్ కొత్త కుమారి ,కునాల ప్రేమీల ,కనమర్లపుడి లక్ష్మీ తిరుమల , శిఖకొల్లి శ్రీనివాస గుప్తా ,అర్వపల్లి ఆంజనేయులు , చక్రవర్తి మెడికల్స్,చిలకల రామలింగేశ్వరరావు , మసాల బండి సాంబయ్య ,సుబ్బారావు , ఆర్యవైశ్య ప్రముఖులు, షేక్ కరిముల్ల , నెల్లూరి సదాశివరావు, పఠాన్ సమద్ ఖాన్ ,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వం పై మహిళలు ఆగ్రహం గా ఉన్నారు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు

- గణపవరం గ్రామంలో మోత మోగిద్దం కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు



**శుభ తెలంగాణ : :** తెదేపా అధినేత చంద్రబాబును కుట్రలతోనే జైలులో నిర్బంధించారని.. తాడేపల్లి సైకో జగన్‌పై సమరభేరి మోత మోగించడం జరిగిందని టిడిపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు అన్నారు, చంద్రబాబుకు సంఘీభావంగా రాష్ట్రవ్యాప్తంగా మోగిన మోతలతో తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రకంపనలే కాదు బీటలు వారి ఉంటాయని అన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులు, అరెస్టుకు నిరసనగా గణపవరం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఇంత పెద్దఎత్తున మహిళలు పాల్గొని నిరసనలు తెలియజేయడం పై జగన్ మోహన్ రెడ్డి పరిపాలన పై మహిళలు ఎంత పెద్ద ఎత్తున అసంతృప్తిగా ఉన్నారో తేటతెల్లమవుతుందని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలోని గణపవరం తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

26 వ వార్డులో.....

26 వ వార్డు లో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నజిరున్నిసా బేగం ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మోత మోగించడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వార్డులోనీ మహిళలు పార్టీ నాయకులు పాల్గొన్నారు

## స్వచ్ఛత, శుభ్రతతోనే గాంధీ గారికి నిజమైన నివాళి- తీగల సత్యవతి



**శుభ తెలంగాణ :**బిజేపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పరమేశ్వరి ఆదేశానుసారం, జిల్లా అధ్యక్షులు పి వి శివారెడ్డి సూచనల మేరకు ఒంగోలు నగరంలోని గాంధీనగర్ నాలుగు ఐదు లైన్లలో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా ఇంచార్జ్ తీగల సత్యవతి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ అభియాన్ లో భాగంగా ఆదివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేశారు. అక్కడి పరిసరాలను శుభ్రం చేసి స్థానికులకు స్వచ్ఛభారత్ యొక్క ముఖ్య ఉద్దేశం గురించి వివరించారు. ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛభారత్ కింద మరుగు దొడ్లను వినియోగించుకోవాలని తెలిపారు. గాంధీనగర్ ఆరో లైన్ చివర అపశుభ్రత వాతావరణం కలిగి ఉందని స్థానికులు కొందరు తెలపడం జరిగినది, దీని నగరపాలక సంస్థ వారికి తెలియజేస్తామని, అక్కడ సైడ్ కాలువల పరిస్థితి ఘోరంగా ఉన్నదని, కార్మికులు రాకపోవటం, శుభ్రపరచకపోవడంతో దోమల బెడద ఎక్కువగా ఉండటం వలన పెద్దలు, పిల్లలు టైఫాయిడ్, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ తదితర సీజన్ వ్యాధులకు గురి కావలసి వస్తుందని, కనుక వెంటనే నగరపాలక సంస్థ వారు మురుగుకాలువలను సరిచేసి నీరు నిలువకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు జజ్జర కృష్ణవేణి, స్థానిక కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## భీమ్ రావ్ పలిలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్థిక సాయం అందించిన PACS డైరెక్టర్



**మెదక్ జిల్లా చేగుంట మండల్ శుభ తెలంగాణ :**ఉమ్మడి చేగుంట మండల్ భీంరావ్ పల్లి గ్రామంలో ఇటివలే మరణించిన ఇప్పకింది చంద్రం కుటుంబానికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబానికి 3000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో %ూాజూ% డైరెక్టర్ .గరిజాల. కుమార్ .
కిష్ట రాములు .మంగ నరేష్ ఈప్పకింది మహేష్ కిష్ట బాబు బోయిని మల్లేష్ ఇప్పకింది అరుణ్ కుమార్ కొంగల రాజేష్ బొయిని ప్రదీప్ గరిజల బ్రలాజు కాపు ప్రవీణ్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

## స్వఛ్ఛత సేవా కార్యక్రమం చందాయిపేటలో సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్ ఆధ్వర్యంలో



**మెదక్ జిల్లా చేగుంట మండల్ శుభ తెలంగాణ :**
మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయపేట గ్రామంలో స్థానిక సర్పంచ్ శ్రీమతి బుడ్డస్వర్ణలతభాగ్యరాజ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో శ్రమదానం చేయడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ రేపు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలో అన్ని వీధులలో క్లీన్ చేయడం పిచ్చి మొక్కలు తొలగించడం జరుగుతుందని మరియు ఎవరి ఇంటి పక్కన వారు క్లీన్ గా ఉంచుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ స్వర్ణలతభాగ్యరాజ్.ఉపసర్పంచ్ సంతోష్ కుమార్,సెక్రెటరీ కృష్ణ, వార్డు సభ్యులు, సాయిబాబా, శోభన్,బండ శ్రీనివాస్,సెకండ్ ఏఎన్ఎం నవనీత,%టుు% ప్రదీప్, ఆశ వర్కర్లు అరుణ,లలిత, గ్రామమహిళలు పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు


## సోలిపేట రామలింగరెడ్డి విగ్రహ ఆవిష్కరణ 02.

- సోలిపేట సుజాత రెడ్డి
- బిఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు,



**మెదక్ జిల్లా చేగుంట మండల్ శుభ తెలంగాణ :**
దుబ్బాక నియోజకవర్గం పరిధిలో
2 10. 2023 పెడుతున్నటువంటి పేద ప్రజల బడుగు బలహీన వర్గాల పెన్నిధి దివంగత నేత దుబ్బాక స్వర్గీయ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్థిక మరియు ఆరోగ్యశాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు మరియు మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మరియు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ విచ్చేస్తున్నారు కావున మన దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు రామలింగారెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం

# గాంధీజీ మాట జగనన్న బాట







పరాయి పాలన దాస్య శృంఖలాల నుండి యావత్ భారతావని స్వేఛ్చా స్వాతంత్ర్యాలను పొందడంలో గాంధీజీ మార్గదర్శకుడయ్యారు. జాతిపిత అయ్యారు. మహాత్మ చూపిన బాటలో.. ఆంధ్రప్రదేశ్ లో పెత్తందార్లను ఎదుర్కొంటూ పేదల పాలిట మరో గాంధీ అవుతున్నారు ముఖ్యమంత్రి జగనన్న. గత పాలకులకు బడుగు బలహీనవర్గాలంటే చిన్నచూపు ఉండేది. వారి అభివృద్ధిని ఏనాడూ పట్టించుకోలేదు. కానీ అదే జగనన్న ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ సహా అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోంది. కేవలం పథకాలే కాదు.. ప్రజారోగ్యాన్ని కాపాడుతోంది. మహాత్మా గాంధీ ఎప్పుడూ ఒక మాట అంటుండేవారు..నిజమైన సంపద కేవలం ఆరోగ్యం మాత్రమే.. బంగారం, వెండి ముక్కలు కావు..మన పెద్దలు చెబుతుండేవారు ఆరోగ్యమే మహాభాగ్యం అన్న గాంధీ మాటల్ని సీఎం జగన్ తన చర్యల ద్వారా వాస్తవ రూపంలోకి తెస్తున్నారు.. ఆంధ్ర ప్రజల పాలిట జగన్ అభినవ గాంధీగా మారారు. చరిత్ర రాయనిది.. సమాజం చూడనిది.. గత పాలకులు ఎవరూ చేయనిది. జగనన్న పాలనతోనే సాధ్యమవుతోంది. జగనన్న ఆరోగ్య సురక్షతో రాష్ట్రం ఆరోగ్యాంధ్రగా మారుతోంది.







## మంత్రి విడదల రజని మంచి నీరు అందిచకపోతే జనసేన నాయకులు కార్యకర్తలు అందరూ బిక్షాటన చేసి ఆ ఊరి సమస్య తీరుస్తామని హెచ్చరిక:పెంటేల బాలాజి



**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**చిలకలూరిపేట నియోజకవర్గం గోవిందపురం గ్రామంలో నియోజకవర్గం నాయకులు పెంటేల బాలాజి గారి ఆధ్వర్యంలో 8వ జనసేన జెండా ప్రతిష్ట కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు, అలానే 8 వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం అదే గ్రామంలో ఏర్పాటు చేశారు, 180 మందికి పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులు అందించారు, 38 మందికి ఉచితంగా చుక్కడాలు తీయిస్తున్నామని, 80 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు ఇస్తున్నామని తెలియచేసారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర అధికార ప్రతినిధి కన్నా రజని పాల్గొన్నారు, ఈ కార్యక్రమం లో రజిని మాట్లాడుతూ ధర్మో రక్షిత రక్షితహా అన్న అన్నయ్య పవన్ కళ్యాణ్ ఆదర్శలకి కచ్చితంగా రాబోవు ఎలక్షన్స్ ఒక నిదర్శనంగా నిలుస్తాయని, అధికార పక్షం వారు పవన్ కళ్యాణ్ ని అసెంబ్లీ లోకి అడుగు పెట్టనివ్వము అని శబధాలు చేస్తున్నారు. వారి శబధాలుకు సమాధి కట్టే రోజు దగ్గరలోనే వుంది అని విమర్శించారు. పేట నియోజకవర్గ నాయకులు పెంటేల బాలాజీ మాట్లాడుతూ అధినాయకులు పవన్ కళ్యాణ్ బీజేపీ, తెలుగుదేశం పార్టీ పొత్తులు ప్రకటించిన తరువాత నియోజకవర్గం లో మొదటి కార్యక్రమం చేయడం అందులో టీడీపీ వారు పాల్గొనడం రేపటి గెలుపు పై ప్రజలలో నమ్మకం మరియు విశ్వసనీయత కలిగాయని బాలాజి కొనియాడారు, గడిచిన నాలుగు సంవత్సరాలలో ఈ ప్రభుత్వం రాష్ట్రములో చేసిన అభివృద్ధి ఏంటంటే వాళ్ళు చేస్తున్న అవినీతిని ప్రశ్నించే ప్రతిపక్షాలపై కేసులు పెట్టడం, దౌర్జన్యాలు చేయటం, చంపటం జగన్ చేసిన అభివృద్ధి అని అన్నారు ఈ నాలుగేళ్లలో ఒక్క పరిశ్రమ కూడ తేలేక పోయారు, ఉన్న ఒక్క జాకీ చెడ్డీ కంపెనీ కూడా పారిపోయింది అని విమర్శలు చేసారు, మన నియోజకవర్గం గోవిందపురం గ్రామంలో మంచి నీటి బావిని బాగుచేయించమని ప్రజలు 4 సంవత్సరాలనుండి మంత్రి ని వేడుకున్నారు, మంత్రి గ్రామానికి మంచి నీరు అందించకలేకపోయారు కానీ జనసేన జెండా ఆవిష్కరణ అడ్డుకోవటానికి మాత్రం అధికారం ఉపయోగిస్తున్నారు, 10 రోజుల్లో మంత్రి విడదల రజని మంచి నీరు అందిచకపోతే పెంటేల బాలాజి జనసేన నాయకులు కార్యకర్తలు అందరూ బిక్షాటన చేసి ఆ ఊరి సమస్య తీరుస్తామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమం గ్రామ నాయకులు తోటకూర అనిల్ కుమార్ మరియు గ్రామ నాయకుల సహకారంతొ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నిర్వహణలో గోవిందపురం గ్రామ నాయకులు, తోటకూర అనిల్. శివ నాగేశ్వరావు కుప్పల కోటి, గోపవరపు మహేష్, లక్ష్మయ్య, ప్రవీణ్, తెలుగుదేశం పార్టీ నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, బాచినేని రామకోటయ్య, ఆత్మకూరు శ్రీనివాసరవు, జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి అచ్చుకోల %శ్రీఎ% నాయుడు, అరుణ్ కుమార్, చిలకలూరిపేట మండల నాయకులు తిమ్మిశెట్టి %ఎ%కోటేశ్వరరావు, నాదెండ్ల మండల అధ్యక్షులు కొసన పిచ్చయ్య, జి డి నాయుడు, యడ్లపాడు మండల ఉపాధ్యక్షులు మేకల రామారావు, మల్లా కోటి, కార్యదర్సులు, పాపన హనుమంతరావు, బొందలపాటి సుబ్బారావు, అమరేశ్వరి, మానస, పట్టణ నాయకులు అచ్చుకోల అరుణ్, పగడాల, సన్నీ నెలటూరి, గోవిందు గణేష్, తోటకూర అనిల్ కుమార్, పెద్దింటి చంద్రశేఖర్. పెద్దింటి అనిల్, సాయి పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com